


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

శనివారం 4 అక్టోబర్ 2025 - పేజీలు 8




# తొలి అడుగు..

- అద్దంకి సమన్వయకర్తగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్
- వృత్తి 'వైద్యం' అయినా ప్రవృత్తి మాత్రం"ప్రజాసేవే"
- ఉచిత విద్య, వైద్యం యువ వైద్యుని ఆకాంక్ష
- నియోజకవర్గంలో మారనున్న రాజకీయ సమీకరణలు
- పుట్టినరోజు సందర్బంగా నేటి నుండి అద్దంకి ఇన్‌చార్జ్‌గా పూర్తి బాధ్యతలు
- చారిత్రక మార్పునకు శ్రీకారం



**నేటిదినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో:**

ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గంలో వైసీపీ సమన్వయకర్తగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తన పుట్టినరోజును పురస్కరించుకొని నేటి నుండి పూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పై "నేటిదినపత్రిక సూర్య" ప్రత్యేక కథనం.. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామంలో చింతలపూడి వెంకటేశ్వర్లు (పొట్టయ్య)నాగేంద్రం దంపతుల సంతానం శ్రీనివాసరావు, విజయబాబు, అశోక్ కుమార్ లు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగి, కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సమాజ సేవలో మునిగి ఉన్నారు. 'ప్రజాసేవే మా ప్రవృత్తి' అనే మంత్రంతో అన్నయ్య, ఎన్ఆర్ఐ చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాలతో డాక్టర్ అశోక్ కుమార్ రాజకీయాల్లోకి ప్రవేశించడం, అద్దంకి నియోజకవర్గ ప్రజలకు కొత్త ఆశలు నింపుతోంది.

**ఆకలి తెలిసిన తండ్రి పొట్టయ్య..**

చింతలపూడి వెంకటేశ్వర్లు అలియాస్ (పొట్టయ్య) – జానపాడు గ్రామంలో ఈ పేరు ఇప్పటికీ సినిమా హీరోలా ప్రతిధ్వనిస్తుంది. సామాన్య వ్యవసాయకుడైన ఆయన, ఎవరైనా ఆకలితో వచ్చినా 'కాదు' అనని, పొట్ట నింపి పంపేవారు. ఆ గ్రామంలో 'పొట్టయ్య' అనే పేరు ఇప్పటికీ ప్రతి ఇంటి మాటల్లో ఉంటుంది. ఆయన సంతానంగా చింతలపూడి బ్రదర్స్ కూడా తండ్రి మార్గాన్ని అనుసరిస్తూ, సమాజ సేవలో మునిగారు. "మా తండ్రి పాఠాలే మా జీవిత మార్గదర్శకాలు" అని వారందరూ నేటికీ గుర్తుచేస్తున్నారట.

**పేదరికం ఎదుర్కొని ఎదిగిన అన్నయ్య శ్రీనివాసరావు..**

కుటుంబ ఆర్థిక ఇబ్బందుల మధ్య చదువుకున్న చింతలపూడి శ్రీనివాసరావు, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, ఎన్ఆర్ఐ గా ఎదిగారు. తన సామర్థ్యంతో కుటుంబాన్ని ఆర్థికంగా స్థిరపరచిన ఆయన, తండ్రి మరణానంతరం 'చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్' ను స్థాపించారు. దీని ద్వారా పల్నాడు ప్రాంతంలో ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించారు. సోదరుల చదువుకు ఆయనే మద్దతుగా నిలిచారు.. విజయబాబును బిజినెస్ రంగంలో రూపొందించి, అశోక్ కుమార్‌ను ఎంబీబీఎస్ చదివించి డాక్టర్ చేశారు. 2019 లో గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన చింతలపూడి శ్రీనివాసరావు ఓటమి చవిచూశారు. నమ్మిన ఆ పార్టీ శ్రేణులే ఆయన ఓడిపోవడానికి అప్పుడు ప్రధాన కారణమని చెప్పకు తప్పదు. నాడు అన్నయ్య కు డాక్టర్ అశోక్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలు చేసి అండగా నిలబడ్డారు. అనంతరం టీడీపీ సీటు దక్కుతుందని ఆశించిన చింతలపూడి బ్రదర్స్ కు నిరాశే మిగిలింది. దాంతో మోసపోయామని గ్రహించి 2024లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో చింతలపూడి సోదరులు "వైసీపీ" తీర్థం పుచ్చుకున్నారు. అప్పటి నుండి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సహకారంతో గురజాల నియోజకవర్గంలో నిరంతరం విస్తృత పర్యటనలు చేస్తూ, పార్టీ కార్యకర్తలు, ప్రజల సమస్యలకు స్పందించారు. వారి మనోభావాలకు తగ్గట్లుగా నడిచారు. ఆ కలుపుకుపోయే తనమే అశోక్ కుమార్ ను అద్దంకి వైసీపీ పగ్గాలు దక్కేలా చేసిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**గ్రామీణుల ఆరోగ్య రక్షకుడు..**

అన్నయ్య శ్రీనివాసరావు సహకారంతో తమ్ముడు డాక్టర్ అశోక్ కుమార్ 'పల్నాడు హాస్పిటల్స్'ను స్థాపించారు. భార్య డాక్టర్ రమ్య హారిక %-% స్త్రీ ప్రసూతి, సంతాన సాఫల్యత వైద్య నిపుణురాలు మరియు గోల్డ్ మెడలిస్ట్ %-% ఆమె కృషితో హాస్పిటల్ మరింత ఆకాంక్షల దీపాన్ని నింపి ప్రజలకు మరిన్ని సేవలు చేసేలా సహకరించింది. 24 గంటల్లో 21 మంది గర్భిణీలకు కాన్పులు చేసిన రికార్డు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకే దక్కింది. ఈ త్రిమూర్తులు వారి సతీమణుల సహకారం లేకుండా ఈ సేవలు సాధ్యం కాదని అంటుంటారు.

**పేద ప్రజల గుండె చప్పుడు హలో నేస్తం..**

గురజాల నియోజకవర్గంలో 'హలో నేస్తం' పేరుతో మిగతా 3వ పేజీలో



## ప్రజా దర్బార్‌లో పభుత్వ చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ జీవీ ఆంజనేయులు పాల్గొని నిర్వహించిన అనంతరం ప్రసంగించారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెజిల్ బృందం పర్యటన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రత్యక్ష అనుభవం పొందేందుకు బ్రెజిల్, యూఏఈ మరియు శ్రీలంక దేశాలకు చెందిన 30 మంది సభ్యుల ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ (ఏపీ సీ ఎన్ ఎఫ్) కార్యక్రమాన్ని 8 రోజులపాటు సందర్శించనుంది. ఈ పర్యటన రైతు సాధికార సంస్థ ( ఆర్ వై ఎస్ ఎస్) మరియు అంతర్జాతీయ గుర్తింపు పొందిన "నౌ" (ఎన్ ఓ డబ్ల్యు) పార్ట్నర్స్ ద్వారా నిర్వహించబడుతుంది. పర్యటన ద్వారా ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయంలో ఉన్న విస్తృతమైన ఆవిష్కరణలు, సామూహిక సమీకరణ విధానాలుప్రకృతి వ్యవసాయం ద్వారా కలుగుతున్న సామాజిక, ఆర్థిక, పర్యావరణ మిగతా 3వ పేజీలో





### అనుమతుల మంజూరు

## ఆలస్యం కారాదు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పరిశ్రమలు, సేవా రంగాల్లో అనుమతుల మంజూరు ఆలస్యం కారాదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెకండరీ, సేవా రంగాల శాఖలతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెకండరీ, సేవా రంగాలలో జిల్లాలో ఉత్తమ ప్రగతి రావాలన్నారు. సెకండరీ రంగంలో జిల్లా ఉత్తమ స్థానంలో నిలవాలని చెప్పారు. స్థూల విలువ ఆధారిత పెరగాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు వేగవంతం కావాలని స్పష్టం చేశారు. రాజధాని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఇసుక సరఫరాలో ఎటువంటి సమస్య ఉండరాదని ఆమె ఆదేశించారు. గుంటూరు నగరంలో వాయు కాలుష్యాలు తగ్గించుటకు మిగతా 3వ పేజీలో

# అగేస్తేశ్వరరా స్వామి దేవాలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం



**పాత గుంటూరు మేజర్ న్యూస్ :** పాత గుంటూరు పరిధిలోని శ్రీ గంగా పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శుక్రవారం మేళతాళాల మధ్య ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకార మహోత్సవానికి గుంటూరు తూర్పు నియోజక శాసనసభ్యులు నశీర్ మ హమ్మద్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కమిటీలో దేవస్థానం చైర్మన్ గా గాలి సతీష్ బాబు, వైస్ చైర్మన్ గా సాధు రామక్రిష్ణ, డైరెక్టర్లుగా మేటికాల వరలక్ష్మి, గదెశెట్టి సునీత, మల్లాది కాంతారావు, బసల నాగమల్లిక, గూడూరు పద్మజా కుమారి, కొలగాని సతీష్ బాబు, ముడావత్ శివ నాగరాజు నాయక్, యల్లావుల జయలక్ష్మి, యాయవరం లలిత ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గుంటూరు అర్బన్ జిల్లా కన్వీనర్ అద్దంకి రవి, క్రాంతి కిరణ్, వెంకట్, కిరణ్ ప్రభాకర్, ఈ కందుకూరి కందుకూరి వెంకట్, జాగర్లమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాలకు అండ



**గుంటూరు :** రాష్ట్ర ప్రభుత్వం ఆటోవాలాలకు అండగా ఉండెందుకు ప్రతిష్టాత్మకంగా శనివారం ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని అమలు చేయనున్నదని గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు, రాష్ట్ర కార్యక్రమం ప్రకాశం బ్యారేజి వద్ద జరగనున్నదని, జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా అర్బన్ పరిధిలో రెవెన్యూ కళ్యాణ మండపంలో జరుగుతుందని, అర్హులైన డ్రైవర్లు యూనిఫారంతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలనిఆయన తెలిపారు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా డ్రైవర్లకు ఏడాదికి ఒక్కసారి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందిచడానికి చేపట్టిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంకు హాజరయ్యే డ్రైవర్లకు సమాచారం అందించడం జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ కళ్యాణ మండపంలో శనివారం ఉదయం జరిగే కార్యక్రమానికి గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు, స్థానిక ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని, ఆటో డ్రైవర్లు సకాలం' రావలన్నారు. కళ్యాణ మండపంలో రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేసే ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేలా డిజిటల్ బోర్డ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజా సమస్య ల పరిష్కారానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తాను

**– పెదనందిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు**

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండల పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య ల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో టీడీపీ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పెదనందిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు అన్నారు. గురువారం విజయదశమి సందర్బంగా స్టానిక పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కోడూరి రాంబాబు మాట్లాడుతూ గత నెల 28వ తేదీన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అన్ని గ్రామాల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ అన్ని విధాలుగా బలోపేతానికి కృషి చేస్తానని, అందరు నాయకులను కలుపుకొని పోతానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో టీడీపీ జెండా రేపరేపాలాడేలా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు, స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు కు పెదనందిపాడు అంటే అంతా టీడీపీ ప్రజాప్రతినిధులు ఉంటారనే విధంగా బహుమతి ఇచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సీతారామయ్య, NRI లాస్ ఎంజ్లిస్ టీడీపీ అధ్యక్షులు ఆళ్ల వెంకట్, ITDP కార్యదర్శి దివ్వి నాగరాజు, మండల మహిళా అధ్యక్షరాలు చిన్నం ఈశ్వరమ్మ, రామినేని శ్రీనివాస్, చెన్నుపాటి సురేంద్ర, ఆళ్ల రాజారావు, మాకినేని శ్రీకాంత్, బోలినేని బాల రత్నం, మోహన్ బాబు, నల్లూరి అంకమ్మరావు, నాగండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# మీరే.. వారదులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** మీరే వారదులు అని నియోజక వర్గం స్థాయిలో పనిచేస్తున్న "యంగ్ ప్రొఫెషనల్స్" ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, యంగ్ ప్రొఫెషనల్స్ తో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో యంగ్ ప్రొఫెషనల్స్ కీలక పాత్ర వహించాలన్నారు. "ఉన్నత విద్యార్హత కలిగి యంగ్ ప్రొఫెషనల్స్ గా చేరారని, మీ విజ్ఞానం వృథా కాకుండా సమాజ హితానికి దోహదం కావాలని" పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నియోజక వర్గ స్థాయిలో కార్యాలయాలను ముఖ్య మంత్రి ఏర్పాటు చేశారన్నారు. ఈ వ్యవస్థను విజయవంతం చేయడంలో ధృడ సంకల్పంతో పని చేయాలని కోరారు. నియోజక వర్గాల స్థాయిలో విజన్



యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని దానిపట్ల క్షుణ్ణంగా అవగాహన పొందాలని సూచించారు. నియోజక వర్గంలో క్షేత్ర స్థాయిలో ప్రతి అంశం పట్ల సంపూర్ణ అవగాహన అవసరం అన్నారు. మీడియాలో వస్తున్న సానుకూల, వ్యతిరేక వార్తలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకోవాలని తద్వారా అవగాహన పెంపొందుతుందని చెప్పారు. నియోజక వర్గంలో అభివృద్ధికి అవకాశం ఉన్న రంగాలను గుర్తించాలని, వాటి పురోగతికి అవసరమగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రాథమిక, సెకండరీ, సేవా రంగాల్లో ఉన్న అన్ని అవకాశాలు ఉపయోగించుకొని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన కార్యక్రమాలు (ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ లు) – ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) తదితర అంశాల అమలులో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. ఆ ప్రాంతాల్లో చేపడుతున్న ప్రాజెక్టులు, ఇతర అంశాల పట్ల స్పష్టమైన అవగాహన పొంది సూచనలు అందించే స్థాయిలో ఉండాలని ప్రేరణ కల్పించారు. నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, శాసన సభ్యులుతో చక్కటి సమన్వయం చేసుకోవాలని తద్వారా ప్రతి అంశానికి మంచి విశ్లేషణ చేయవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి సూచికలు, లక్ష్యాల సాధనలో దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతి బసు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికర్త అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి

**– జనాబ్ నజీర్ అహ్మద్ ఖాన్ సాహెబ్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సృష్టికర్త అల్లాహ్ ను మాత్రమే ఆరాధించాలని, బహు దైవారాధన (షిర్క్) చేయకూడదని జనాబ్ నజీర్ అహ్మద్ ఖాన్ సాహెబ్ అన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారకనగర్ మస్జీద్ –ఎ– మొహమ్మద్ లో శుక్రవారం ఆయన తౌహీద్ (దేవుని ఏకత్వం) అనే అంశంపై జుమా ప్రసంగం (ఖుత్బా) చేశారు. ముస్లింలు శుక్రవారం జుమా నమాజ్ అనగానే గుసూల్ స్నానం చేసి తెల్ల బట్టలు ధరించి అత్తరు పూసుకుని మసీదులకు రావడమే కాదని, జీవితాల్లో మార్పు రావాలని, సంస్కరణ జరగాలన్నారు. పూర్తి ప్రపంచంలో ఏ ధర్మంలో లేనటువంటి గొప్ప ధర్మం ఇస్లాం ను అల్లాహ్ ఇచ్చారని గుర్తు చేశారు. శుక్రవారం కుత్బాలు జరుగుతున్న సందర్భంలో చెప్పేవారు, వినేవారు ఒకరినొకరు సంస్కరించుకునేందుకు మంచి అవకాశం ఏర్పడుతుందన్నారు. వాస్తవానికి శుక్రవారం జుమా నమాజ్ ద్వారా మన జీవితాల్లో సంస్కరణ అనేది జరుగుతుందా? అంటే ఎక్కువ శాతం కాదనే చెప్పాలన్నారు. జుమా నమాజ్ కు ప్రతి మసీదులో తక్కువ మంది ఉంటున్నారన్నారు. రంజాన్, బక్రీద్ పండుగలకు మసీదులు, ఈద్గాలతో పాటు రోడ్లు సైతం నిండిపోతాయని, వాస్తవానికి ఈద్ నమాజ్ నఫిల్ నమాజ్ అని, జుమూ నమాజ్ ఫరజ్ నమాజ్ అన్నారు. ఈద్ నమాజ్ చదవకపోయినా ఇబ్బందేమీ లేదని, శిక్ష ఏమీ ఉండదన్నారు. అదే జుమా నమాజ్ చదవకపోతే అల్లాహ్ శిక్షిస్తాడన్నారు. పూర్తి ప్రపంచంలో ఇస్లాం ఒకటే దేవుని ఏకత్వంపై ఉందని మిగిలిన అన్నిచోట్ల దేవుడు త్రిత్వమై ఉన్నాడని, ముక్కోటై ఉన్నాడనే రకరకాల ఆలోచనలు ఉన్నాయన్నారు. అల్లాహ్ ను నమ్మిన ప్రతివారు స్వర్గంలోకి వెళ్లరని, అల్లాహ్ ను మాత్రమే నమ్మిన వారు స్వర్గానికి వెళతారన్నారు. మక్కా ముష్రిక్కులు అల్లాహ్‌ను నమ్మే వారిని అయితే ఆయనతోపాటు మిథ్యా దైవాలను కూడా నమ్మేవారని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో ముస్లింలు కూడా అలాగే ఉంటున్నారన్నారు. అల్లాహ్ దేవుడు అని నమ్ముతూనే దర్గాలకు వెళుతున్నారని, ఇటువంటి ఆలోచన ఉంటే తౌహీద్ ఆమోదయోగ్యం కాదన్నారు. అల్లాహ్ ముస్లింల దేవుడు అని ముస్లిమేతరులు కూడా నమ్ముతారని గుర్తు చేశారు. తౌహీద్ అనేది అరబ్బీ పదమని తెలుగులో ఏకత్వం అన్నారు. దైవాన్ని ఒకే ఒక్కడు గా నమ్మాలన్నారు. సమాజంలో చదువుకున్న వారిని, రిక్షా తొక్కే వారిని, ఆటో డ్రైవర్లను, చివరకు చదువు రాని వారిని అడిగినా దేవుడు ఒక్కడే అని , పైన ఉన్నాడంటారన్నారు. కానీ ఆచరణ దగ్గరకు వచ్చేసరికి మా కులదైవం, మా గ్రామ దేవత, మా వంశానికి ఒకే దైవం ఉన్నాడని చెబుతూ మారిపోతున్నారన్నారు. దేవుడు ఒక్కడే అని ప్రపంచంలో అందరూ నమ్ముతారని అయితే ఆ ఒక్క దేవుడు ఎవరు? ఆ ఒక్కరినే ఎందుకు నమ్మాలి? అనే విషయాన్ని సవివరంగా తెలుసుకోవాలన్నారు. కొత్త ఫోన్ కొంటే వాటి అప్లికేషన్లు అప్డేట్స్ అన్ని తెలుసుకుంటామని, ఇస్లాం గురించి తెలుసుకోవాలంటే మాత్రం నమాజు దాటి వెళ్లడం లేదన్నారు. మసీదులు నిర్మించడం మంచిదేనని, అయితే తౌహీద్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తౌహీద్ మూడు రకాలు అని, ఈ మూడింటిలో ఏ ఒక్కదానిని నమ్మకపోయినా తౌహీద్ పరిపూర్ణం కాదన్నారు. పుట్టేవాడు దేవుడు కాదని, దేవుడికి తల్లిదండ్రులు కానీ సంతానం కానీ లేరని, ఆయనను పోలింది సృష్టిలో ఏదీ లేదన్నారు. వాస్తవానికి అందరి దేవుళ్ళు ఒక్కటి కాదు అని... అందరూ దేవుళ్ళు కలిపి ఒకే ఒక్కదేవుడు అన్నారు. పిలిచేవారు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను దానికి సమాధానం కూడా చెబుతాను అని దివ్య ఖురాన్ లో అల్లాహ్ స్పష్టంగా తెలియజేశారన్నారు. అమావాస్య రాత్రి నల్లని చీకటిలో నల్లని కొండపై నల్లని చీమ నడుస్తుంటే సప్తాకాశాలపై నుంచి అల్లాహ్ దాని నడకను చూడగలడని, దాని అడుగుల శబ్దం కూడా వినగలడన్నారు. అల్లాహ్ గొప్పతనం తెలుసుకోవాలంటే సప్త సముద్రాల్లో ఉన్న నీటిని సిరాగా, పూర్తి ప్రపంచంలో ఉన్న వృక్షాలను కలాలుగా మార్చినా పూర్తి కాదన్నారు. వృక్షాలు అరిగిపోయి, సముద్రాల్లో నీళ్లు అయిపోయినా అల్లాహ్ గొప్పతనం మాత్రం మిగిలే ఉంటుందన్నారు. అల్లాహ్ చిన్న వీర్యపు బిందువు ద్వారా మాతృగర్భాల్లో మనల్ని తీర్చిదిద్దాడని, ఆయనే ఉపాధి ఇస్తాడని, ఆయనే మరణాన్ని ఇస్తున్నాడని, ఆయనే మరణించిన తరువాత తిరిగి లేపేవాడన్నారు. అల్లాహ్‌ను కాదని ఎవరెవరిని ఆరాధిస్తున్నారో వారు ప్రవక్తలైనా, రాజకీయ నాయకులైనా, సినిమా తారలైనా, పెద్ద పెద్ద మహారాజులైనా, ప్రపంచాన్ని ఏలిన చక్రవర్తులైనా, శ్రీమంతులైనా... ప్రతి ఒక్కరికీ (డీఓబీ) డేట్ ఆఫ్ భర్త్ ఉంటుందని, ఇది ఉన్న వారికి (డీఓడీ) డేట్ ఆఫ్ డెత్ కూడా ఖచ్చితంగా ఉంటుందన్నారు. నేటి సమాజంలో కొందరు కనబడని దైవాల గురించి ఎందుకని, మా తల్లిదండ్రులే దైవాలు అంటుంటారన్నారు. తల్లిదండ్రుల ద్వారా ప్రయోజనం చేకూరవచ్చునని అంతమాత్రాన వారు దైవాలు ఎంత మాత్రం కాదన్నారు.

# జిస్‌టి 2.0 సంస్కరణలు ప్రజలకు ఏంతో ప్రయోజనం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సూపర్ జి స్ టి సూపర్ సేవింగ్స్ వేడుకలో భాగంగా జి స్ టి 2.0 సంస్కరణలపై వాణిజ్యపన్నుల శాఖ, నరసరావుపేట వారి ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులతో స్థానిక మునిసిపల్ ట్రావెలర్ బంగాళా లో వర్కుషాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణం లోని వివిధ రంగాలలోని ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం జరిగింది. పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఇన్సూరెన్స్, ఆటోమొబైల్, ట్రాక్టర్ స్పేర్స్, మందులు, దుస్తులు, పాదరక్షలు, టి వి లు, ఎయిర్ కండిషనర్లు, స్టేషనరీ, ఇలా అనేక వస్తువులు, సేవలపై భారీగా పన్నులు తగ్గాయాని తెలిపారు. జి స్ టి 1.0 లో కొన్ని ఇబ్బందులు పడిన మాట వాస్తవం అని అయితే 2.0 మాత్రం నిజంగా ప్రజలకు భారీ ప్రయోజనాలు/మిగులు కల్పిస్తుందని తెలిపారు. ఈ జి స్ టి 2.0 సంస్కరణలవలన దేశావ్యాప్తంగా సుమారు రూ. 1.60 లక్షల కోట్లు, మన రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్లు ప్రజలకు ఆదా అవుతుందని వక్తలు తెలిపారు ఇప్పటివరకు ప్రజలు అనేక మార్గాలద్వారా రేట్లు తగ్గించిన విషయ %శీ% వింటున్నప్పటికి పట్టణంలోని ప్రముఖులు ఈ విషయాన్నీ వర్కుషాపులో ధ్రువీకరించడంతో వర్కుషాప్ కి హాజరైనవారు అలాగే పట్టణ ప్రజలు రెట్ల తగ్గింపు పై నమ్మకాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్, స్టీవెన్సన్ పాత్రో, నరసరావుపేట వాణిజ్యపన్నుల అధికారి ఎం రామారావు, పల్నాడు జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి ఫణి రాజకుమార్, పల్నాడు జిల్లా డ్రగ్స్ , మెడిసిన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం వేణుమాధవ్, నరసరావుపేట పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు వనమా సాంబశివరావు మరియు కార్యదర్శి పచ్చిపులుసు సతీష్కుమార్ మరియు పట్టణ చార్టెడ్ అకౌంటెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలి శివప్రసాద్, సెక్రటరీ జి. మురళి కృష్ణమరియు వల్లభ మిల్క్‌డైరీ తరపున అకౌంట్స్ మేనేజర్ ఉడుతా వీరాంజనేయులు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపుతో చౌకగా చేనేత వస్త్రాలు లభ్యం : వి.భీమయ్య

**గుంటూర జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జీఎస్టీ 2.0 లో వస్త్రాలపై పన్నులు తగ్గటంతో ధరలు తగ్గి చేనేత వస్త్రాలు వినియోగదారులకు తక్కువ ధరకే లభ్యమవుతున్నాయని చేనేత జౌళి శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వి భీమయ్య తెలిపారు. శుక్రవారం లక్ష్మీపురంలోని ఆప్కో దుకాణంలో జిఎస్టి 2.0 వేడుకలు, సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వస్త్రాలపై పన్ను తగ్గింపు పై చేనేత, జౌళి శాఖ , జీఎస్టీ (సేల్స్ టాక్స్) శాఖ, పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల వస్త్రాలపై తగ్గిన పన్నుల వివరాలతో దుకాణం వద్ద ప్రచార పోస్టర్లను ప్రదర్శించారు. చేనేత , జౌళి శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వి భీమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జీఎస్టి 2.0లో వస్త్రాలపై తగ్గిన పన్నుల గురించి ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గతంలో చేనేత వస్త్రాలపై నాలుగు స్లాబుల జిఎస్టి పన్ను విధానం ఉండేదని, ప్రస్తుతం రెండు స్లాబులు 18 శాతం, ఐదు శాతం మాత్రమే ఉందన్నారు. చేనేత దుస్తులు (రూ.1001



నుంచి 2,500 వరకు) గతంలో 12 శాతం ఉంటే ప్రస్తుతం ఐదు శాతంకు, మానవ నిర్మిత నూలు, యారన్స్ గతంలో 12 నుంచి 18 శాతం ఉంటే ప్రస్తుతం ఐదు శాతం కు, కార్పెట్స్ రగ్గులు 12 శాతం నుండి ఐదు శాతం కు టైలరింగ్ జాబ్ వర్క్స్ 18 శాతం నుండి 5%కు పన్ను తగ్గించారని తెలిపారు. చేనేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకులు రంగులు రసాయనాలు నూలుపై జీఎస్టీ ఐదు శాతంకు తగ్గించడం జరిగిందన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన చిన్న వ్యాపారులు, చేనేత ఉత్పత్తిదారు లకు పన్ను భారం తగ్గుతుందని, ఖరీదైన వస్త్రాలపై పన్ను పెరగటం వల్ల మార్కెట్లో నాణ్యత పెరుగుతుందని, చేనేత వస్త్రాలు చౌకగా లభిస్తాయన్నారు. వినియోగదారులకు చేనేత వస్త్రాలు సరసమైన ధరలకు లభించడంతో అమ్మకాల పెరిగి చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందడంతో పాటు నేతన్నలకు ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. జీఎస్టీ పన్నులు తగ్గింపు వల్ల చేనేత రంగం పై ఆధారపడి జీవిస్తున్న వారితోపాటు వినియోగదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జీఎస్టీ (రాష్ట్ర పన్నులు) అసిస్టెంట్ కమిషనర్ కేదార స్వామి మాట్లాడుతూ దేశంలో 2017 జూలైలో జీఎస్టీ పన్ను 395 వస్తువులపై 5 శాతం, 12 శాతం 18 శాతం ,28 శాతం గా నాలుగు స్లాబ్ రేట్లలో అమలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జీఎస్టీ 2.0 లో తీసుకువచ్చిన నూతన సంస్కరణల ప్రకారం వివిధ రకాల వస్తువులపై కొన్నింటికి పూర్తిస్థాయిలో పన్ను తొలగించడంతోపాటు ఐదు శాతం, 12 శాతం రెండు స్లాబు రేట్లు మాత్రమే అమలు చేయడం జరిగిందన్నారు. పన్నులు తగ్గడంతో ధరలు తగ్గి తక్కువ ధరకే వస్తువులను వినియోగదారులు కొనుగోలు చేసి ప్రయోజనం పొందుతున్నారన్నారు. కార్యక్ర మంలో పరిశ్రమల శాఖ ఏడి మణికుమారి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ ఏడి షేక్ అబ్దుల్ రషీద్, జీఎస్టీ అధికారి నల్లపాటి శ్రీనివాసరావు, పరిశ్రమ శాఖ సూపరింటెండెంట్ నాగరాణి, చేనేత, జౌళిశాఖ అభివృద్ధి అధికారులు బి.శ్రీధర్ బాబు కే రాజ వర్ధన్ పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించండి : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రోడ్ల మీద ట్రాఫిక్ సమస్య, డ్రైన్లపై మురుగుపారుదలకు అడ్డుగా ఉన్న ఆక్రమణ లను తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ పట్టాభిపురం మెయిన్ రోడ్, భాగ్య నగర్, తుఫాన్ నగర్, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ వర్షం నీరు డ్రైన్లలో సక్రమంగా వెళ్లడానికి వీలు లేకుండా, ట్రాఫిక్ కి అంతరాయంగా ఆక్రమణలు ఉండడానికి వీలు లేదని, ఇప్పటికే పలుమార్లు వారికి ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలిపినందున పట్టణ ప్రణాళిక అధికారులు తొలగించాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న టీ స్టాల్స్, టిఫిన్ స్టాల్స్ వారు వ్యర్థాలను డ్రైన్ల వేస్తున్నారని, దీని వలన చిన్నపాటి వర్షాలకు కూడా డ్రైన్లు ఓవర్ ఫ్లో జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున, అటువంటి వారి ఆక్రమణలు తొలగించడంతో పాటు భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలన్నారు.

## బ్రెజిల్ బృందం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావాలను ప్రత్యక్షంగా పరిశీలించగలుగుతారు. ఏపీ సీ ఎన్ ఎఫ్ ద్వారా రాష్ట్రాన్ని రసాయన వ్యవసాయం నుండి అగ్రో ఎకాలజీ ఆధారిత వ్యవసాయ విధానాల వైపు మార్చడానికి ఆర్వైఎస్ఎస్ కృషి చేస్తుంది. జాంబియా, శ్రీలంక వంటి ప్రాంతాల్లో విజయవంతమైన పైలెట్ ప్రయోగాల ద్వారా కార్యక్రమం స్థిరమైన వ్యవసాయానికి ఒక నమూనాగా నిలిచింది. శుక్రవారం (అక్టోబర్ 3 వ తేదీన ) గుంటూరులోని ఓ ప్రైవేట్ హోటల్లో సమావేశం నిర్వహించబడింది. ఈ నెల 4 వ తేదీ నుంచి వారం రోజుల పాటు జరుగనున్న క్షేత్రస్థాయి సందర్శనలను దృష్టిలో ఉంచుకొని రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు ప్రకృతి వ్యవసాయ నమూనాలు, సామూహిక సమీకరణలు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పూర్తిగా అర్థం చేసుకోవడానికి, ప్రత్యక్షంగా వీక్షించి అనుభవం పొందడానికి తగిన సమాచారం పవర్ పాయింట్ ద్వారా అందించారు. ప్రతినిధుల బృందాన్ని ఆర్.వై.ఎస్.ఎస్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ బి. రామారావు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి నీరజ స్వాగతించారు. అనంతరం ఆర్.వై.ఎస్.ఎస్ యొక్క విజన్, మిషన్ నిర్మాణాన్ని పరిచయం చేశారు. అనంతరం కార్యక్రమంలోని వివిధ అంశాలపై, ప్రత్యేకంగా సామూహిక సమీకరణలో స్వయం సహాయక సంఘాలు , మహిళల పాత్ర, ప్రకృతి వ్యవసాయ శాస్త్రీయత, ఐసిటి ఆధారిత మానిటరింగ్, ఆరోగ్యం, పోషణ, మార్కెటింగ్, విలువ జోడింపు, మరియు అంతర్జాతీయ సహకార ప్రయత్నాలు వంటి అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. సమావేశం ద్వారా ప్రతినిధులు ఏపీ సీ ఎన్ ఎఫ్ విధానాలపై పూర్తిస్థాయి అవగాహన పొందారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా నేల ఆరోగ్యం పునరుద్ధరణ, వ్యవసాయ ఆదాయాల పెంపు మరియు పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలను అవగాహన చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు సహకరిస్తున్న "నౌ" పార్ట్నర్స్ ఫౌండేషన్ , నౌ ఇన్వెస్ట్మెంట్ పార్ట్నర్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ వాల్టర్ లింక్, బ్రెజిల్ డైరెక్టర్ లియోనార్డో ఆంద్రాడేల నేతృత్వంలో పర్యటన కొనసాగుతోంది. ఐ క్రాఫ్ (ఐ సి ఆర్ ఏ ఎఫ్) శ్రీలంక దేశ డైరెక్టర్, యూఏఈకి చెందిన న్యూయార్క్ యూనివర్సిటీ నేత కూడా ఈ బృందంలో పాల్గొన్నారు. బృందంలో ప్రపంచ స్థాయిలో సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే నాయకులు, బ్రెజిల్ వ్యవసాయ మరియు కుటుంబ వ్యవసాయ శాఖ (ఎం డి ఏ) ఉన్నతాధికారులు, ప్రభావవంతమైన సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, ప్రధాన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సివిల్ సొసైటీ సంస్థల ప్రముఖ నేతలు ఉన్నారు.

# అనుమతుల మంజూరు ఆలస్యం కారాదు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాల్సి ఉందని సూచించారు. నీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కర్మాగారం వంటి వాటికి పక్కా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. పారిశుధ్యం నగరంలోనూ, ఇతర మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున చేపట్టాలని, బహిరంగ మలవిసర్జన ఉండరాదని స్పష్టం చేశారు. స్లమ్ ప్రాంతాల్లో అవసరమైతే సామాజిక మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు.

**సేవా రంగంతో ఆర్థిక వృద్ధి సాధించాలి**

సేవా రంగంతో ఆర్థిక వృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించాలన్నారు. జిల్లాలో సేవా రంగం వృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రధాన పనితీరు సూచికలు ( కి పర్ఫామెన్స్ ఇండికేటర్స్) పై క్షేత్ర స్థాయి సిబ్బందికి కూడా పూర్తి స్థాయి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, సంక్షేమ శాఖలు కీలకంగా పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో రక్త హీనత కేసులు ఉండరాదని, వయస్సుకు తగిన పెరుగుదల, బరువు లేని చిన్నారులు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో సిబ్బంది ఆసుపత్రికి చికిత్సకు వచ్చే వాటిపట్ల మర్యాదగా వ్యవహరించే విధంగా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను వైద్య అధికారి తరచూ తనిఖీ చేయాలన్నారు. విద్యార్థుల ఎత్తు, బరువు, హీమోగ్లోబిన్ తదితర ప్రాథమిక సమాచారంతో రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్యం సంభవిస్తే ఇంటికి పంపించాదని, ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స ఇప్పించాలని ఆదేశించారు. పేదల సేవలో భాగంగా ప్రతి నెల పక్కాగా పింఛన్లు పంపిణీ జరగాలని చెప్పారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ జాబ్ మేళాలు నిర్వహించడం, ప్లేస్ మెంటు వచ్చిన వారు ఆ ఉద్యోగంలో కొనసాగేటట్లు చూడాలని అన్నారు. పర్యాటక ప్రాజెక్టుల వివరాలు సమర్పించాలని అన్నారు. వివిధ సాంస్కృతిక, వారసత్వ వేడుకలు తదితర అంశాల షెడ్యూలు సమర్పించాలని చెప్పారు. గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో గల రహదారులు,భవనాలు శాఖ క్రింద ఉన్న రహదారులను నగర పాలక సంస్థకు అప్పగించడం వలన నిర్వహణ మెరుగుకు చర్యలు తీసుకోవచ్చున్నారు. మిషన్ గ్రీన్ క్రింద నగర పాలక సంస్థ పరిధిలో ఐదు లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ముఖ్య ప్రణాళిక అధికారి శేష శ్రీ, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, గనుల శాఖ ఉప సంచాలకులు ఎన్.చంద్రశేఖర్, రహదారులు,భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.శ్రీనివాస మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతి బసు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారి మయూరి, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తొలి అడుగు..

(మొదటి పేజీ తరువాయి)



అకాల వర్షాల వల్ల పంట కోల్పోయిన రైతులకు రూ.6,000 సహాయం, 'మన ఆడబిడ్డ మన బాధ్యత' కార్యక్రమంతో వేలాది మంది నూతన వధువులకు బంగారు తాళిబొట్టు, ఉంగరం, పట్టు చీరలు, సారె – ఇవి వారి సేవా యాత్రలో మైలురాళ్లు అని చెప్పవచ్చు. 'మీ ఆరోగ్యం మా భరోసా' పేరుతో ఉచిత బస్సు సర్వీస్, ఆరోగ్య రథం ద్వారా పల్లెల నుండి హాస్పిటల్ కి వచ్చిన రోగులకు ఉచిత ఓపీ, టెస్టులు, మందులు, రూ.5కే భోజనం – లక్షల మంది రోగులు ప్రయోజనం పొందారు. నేటికీ పొందుతున్నారు కూడా. 'మీకోసం – మీ చింతలపూడి కార్యక్రమంతో మండల కాలనీలు, గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించి, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కరోనా కాలంలో ఒక వంట శాలనే ఏర్పాటుచేసి 50 వేల మందికి పైగా ఆహార పొట్లాలు పంపిణీ, కరోనా కిట్లు అందించి, భయాలను తగ్గించారు. 'విదేశీ విద్య' పేరుతో పేద యువకులను విదేశాలకు పంపి, ఉచిత విద్య, ఉద్యోగాలు కల్పించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించి, ఉచిత వైద్యం, గర్భిణీలకు లక్ష్యల్లో ఉచిత ఇన్సూరెన్స్ లు కట్టడం %–% ఇవన్నీ అన్నయ్య ఆచరణతో అశోక్ కుమార్ నాయకత్వంలో జరిగాయి. మదర్సాలు, చర్చిలు, దేవాలయాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు ఆర్థిక సాయలు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే..

**రాజకీయాల్లోకి ప్రవేశం..**

అశోక్ కుమార్ వృత్తి డాక్టర్ అయినా అన్న శ్రీనివాసరావు అడుగుజాడల్లో నడుస్తూ 'ప్రజాసేవే మా ప్రవృత్తి' అంటున్నారు. ఉచిత విద్య, వైద్యం ఆయన ఆకాంక్షగా చెబుతున్నాడు. కొన్ని నెలల క్రితం వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధిగా నియమితులైన ఆయన, శనివారం అద్దంకి సమన్వయకర్తగా పూర్తి బాధ్యతలు చేపట్టబోతున్నారు. "ప్రజలు మార్పు కోరుకునే పార్టీ నుంచి పోటీ చేస్తాను అన్న అన్నయ్య ఆశయ కల్పనను అద్దంకి గెలుపును తమ అధినేత జగన్ కు గిఫ్ట్‌గా అర్పిస్తాను" అని ఇప్పటికే ఆయన ప్రకటించారు.

**డా.అశోక్ ప్రవేశంతో మారనున్న అద్దంకి సమీకరణలు..**

బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో సమీకరణలు మారనున్నాయి.! ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తన సొంత సామాజికవర్గం నుంచే వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అదే సామజికవర్గానికి చెందిన యువ ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్, వైసీపీ డాక్టర్స్ వింగ్ స్పోక్స్‌పర్సన్ చింతలపూడి అశోక్ కుమార్‌ను పార్టీ సమన్వయకర్తగా నియమించడం, ఈ వ్యతిరేకతకు కొత్త ఊపును ఇచ్చింది. 15 సంవత్సరాలు అధికారంలో రవికుమార్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమీ చేయకుండా, తన గ్రానైట్ మైనింగ్ వ్యాపారాలు, స్వలాభాల కోసం పార్టీలు మార్చి ప్రజలను మోసం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు సొంత సామజికవర్గం నుంచి తిరుగుబాటును రేకెత్తించాయి. రానున్న ఎన్నికల్లో అద్దంకి రాజకీయాలను మలుపు తిప్పబోతోంది. గొట్టిపాటి రవికుమార్ 2009లో కాంగ్రెస్‌తో, 2014లో వైసీపీ తో, 2019, 2024లో టిడిపి తో మార్చి మార్చి గెలిచి, ఇప్పుడు మంత్రిగా ఉన్నారు. నియోజకవర్గంలో ప్రత్యతిపై గొట్టిపాటి రవి 5000 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలిచిన వైనం ఉంది. ఒక నియోజకవర్గంలో దాదాపు పదివేల ఓట్లు వ్యత్యాసం పెద్ద వ్యత్యాసం కాదు. సామాజిక సమీకరణలు మార్పు వల్ల, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిష్మా వల్ల ఫలితాలు ఈజీగా తారుమారు అయ్యే అవకాశం ఉంది. 2019 నుంచి అద్దంకిలో రాజకీయ వైరుధ్యాల వల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ వైసీపీలో యువత్వ శక్తిగా నిలిచారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యారు. సెప్టెంబర్ 2025లో అద్దంకి 'డిజిటల్ బుక్' లాంచ్‌లో కమ్మ, రెడ్డి, బీసీ లను ఐక్యం చేసి, టీడీపీ విధానాలపై (బాపట్ల మెడికల్ కాలేజ్ ఆలస్యం) విమర్శలు జరిపారు. విజయదశమి సందర్భంగా "అసత్యం పై సత్యం గెలవాలి" అని అద్దంకి నియోజకవర్గం గురించి మాట్లాడినట్లు ఉంది. పల్నాడు ప్రాంతంలో 'మానవత్వంలో మహారాజులు'గా చింతలపూడి బ్రదర్స్ ఇప్పటికే పేరు ప్రతిష్ఠ. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే ఎన్నో కార్యక్రమాలు చేశారు. చింతలపూడి బ్రదర్స్ యాత్ర సామాన్యులకు ప్రేరణ. సేవా రంగంలో రాజకీయాలు కలిసి, డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ రాకతో అద్దంకి మరింత మార్పు చెందుతుందని ఆశ కలుగుతుంది. అద్దంకి ప్రజలు కూడా ఆయనను ఎలా ఆదరిస్తారో వేచి చూడాల్సిందే.

# 4వ తేదీన ఆటో డ్రైవర్ సేవలో పథకం

**– జి.ఎస్.టి డేటా అప్ లోడ్ చేయాలి**
**– జెసి అశుతోష్ శ్రీవాస్తవ**

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రభుత్వం ఈ నెల 4వ తేదీన శ్రీకారం చుడుతుందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంపై శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ. 15 వేలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ పథకానికి అర్హులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి కొంత మంది హాజరు అవుతారని తెలిపారు. శాసన సభ నియోజక వర్గం స్థాయిలో సైతం కార్యక్రమాలను 4వ తేదీన ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. రవాణా శాఖ ఉప కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు నిర్వహణకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

అనంతరం సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వివరాలను సక్రమంగా అప్ లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మాట్లాడుతూ జిల్లాలో కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతోందని, అయితే వాటిని సంబంధిత పోర్టల్ లో సక్రమంగా అప్ లోడ్ చేయడం లేదని అన్నారు. ప్రతి శాఖ తమకు నిర్దేశించిన కార్యక్రాలను ఆయా తేదీల్లో పకడ్బందీగా చేపట్టి, కార్యక్రమం పూర్తి చేసిన రెండు గంటల్లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించాలని, వాటి పోస్టర్లు ప్రదర్శించాలని, కరపత్రాలు పంపిణీ చేయాలని అన్నారు. సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టి వాటి ప్రయోజనం పొందే విధంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయడం, ఫ్లెక్సీలు ప్రదర్శించడం చేయాలని చెప్పారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజా వలి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతి మార్గంలో గాంధీజీ చేసిన పోరాటం మార్గదర్శకం




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**
శాంతి మార్గంలో మహాత్మాగాంధీ చేసిన పోరాటం మార్గదర్శకమని మండల టిడిపి నాయకులు పాటిబండ్ల రత్తయ్య అన్నారు. పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల కారుణ్య వృద్ధాశ్రమం, పెదకూరపాడు గ్రామాలలో భారత ప్రభుత్వము,యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ,మేర యువ భారత్,జన చైతన్య సమితి అద్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను, స్వచ్ఛత సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివ రావు మాట్లాడుతూ జీవితంలో అనేక దశలు, ఇబ్బందులు దాటి ముందడుగు వేసిన పెద్దలు చెప్పే మాటలను ఆచరించడం ద్వారా యువతరం తమ లక్ష్యాలను సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో పలువు పెద్దలు వారి అనుభవాలను పంచుకోగా,వృద్దులు లచేయగలిగిన సులువైన రోజు వారి వ్యాయమ ప్రక్రియలను జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు మేడ రాధాకృష్ణ వారితో చేయించారు. వృద్దులు, యువత కలసి ఆటలు, పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈకార్యక్రమంలో కారుణ్య వృద్ధాశ్రమ మేనేజర్ ఆచంట హనుమంతరావు (రాము),జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,పాటిబండ్ల రాజారత్నం, షేక్ మాబు, దాసరి కారుణ్యబాబు, గుడిపూడి రాజశేఖర్,బొంత బుచ్చి బాబు,రాగిడి ప్రేమ్ కుమార్,గోగులపాటి సజీవ్ రూప్ తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెదకూరపాడులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాలువ అప్పారావు మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను జన చైతన్య సమితి ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నవ వెంకటరావు, అవ్వారి శ్రీనివాసరావు,కార్యంశెట్టి బాబు రావు, కొండవీటి శ్రీనివాసరావు, జన చైతన్య సమితి ప్రతినిధులు తుళ్లూరి సాంబశివరావు, దాసరి హాసిని దయానా,గుడిపూడి హారిక, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సవరణలో భాగంగా స్లాబ్ రేట్లపై రైతులకు అవగాహన



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం కేంద్రంలో జీఎస్టీ సవరణలో భాగంగా స్లాబ్ రేట్లపై తీసుకొచ్చిన తగ్గింపు కారణంగా వ్యవసాయ యంత్ర పరికరాలు,మైక్రో ఇరిగేషన్ పరికరాలు,బయో ఫెర్టిలైజర్, బయోపురుగు మందులు, నిత్యవసర వస్తువులు ఎలక్ట్రిక్ పరికరాలు తగ్గిన కారణంగా వీటిపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన సమావేశం మరియు ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అత్తిమళ్ల రమేష్, తాళ్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఏటుకూరి రత్నకుమార్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు,మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జీఎస్టీ అధికారి స్మిత్నర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గల్లా బాబురావు బెల్లంకొండ రాంగోపాల్రావు పాటిబండ్ల యోహాను హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్,మండల సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యురాలు షేక్ ముంతాజ్ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ దిలీప్ పెదకూరపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్ హుస్సేన్ నగరం గ్రామ మాజీ సర్పంచ్ నెల్లూరు మల్లికార్జునరావు మండల ఎస్సీ నాయకులు జంగాల ప్రసాద్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి మండల యువ నాయకులు సరిపుడి గోపి గంగినేని చిన్న మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు మల్లెల నరసయ్య కాశిపాడు గ్రామం మాజీ సర్పంచ్ మల్లెల మోహన్రావు సిద్దంశెట్టి సాంబశివ రావు సొసైటీ డైరెక్టర్ సుందర్ రామిరెడ్డి కొల్లి వెంకటరెడ్డి అన్నం శ్రీనివాస్ రెడ్డి అత్తిమల వెంకటకృష్ణ కొరటాల మస్తాన్రావు మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయ కులు పాల్గొన్నారు.




# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** ఈనెల 05వ తేదీన ఆదివారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్డులో గల "విజ్ఞాన్ నిరుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్స్" విద్యాలయంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్ల ఉద్యోగ రాత పరీక్ష జరగనుంది. శుక్రవారం ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ పోలీస్ శాఖ తరపున కల్పించవలసిన బందోబస్తు, భద్రత ఏర్పాట్ల గురించి సమీక్షించి, పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) G .V. రమణ మూర్తి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఈ రాత పరీక్ష కేంద్రంలోనికి పరీక్ష ప్రశ్న పత్రాలు జాగ్రత్తగా తీసుకువచ్చీ, మరలా జవాబు పత్రాలు జాగ్రత్తగా తీసుకువెళ్ళే వరకు ఆయా విభాగాల వారిగా నిర్వర్తించవలసిన విధుల గురించి చర్చించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించే ముందు చేయవలసిన తనిఖీ లను, పరీక్షా కేంద్రంలో పరీక్షలు రాయడానికి అనువైన సీటింగ్ ఏర్పాట్లను , ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పరీక్షా కేంద్రం వద్ద నియమించ వలసిన పోలీస్ బం దోబస్తు గురించి చర్చించి, పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు ఎస్పీ (అడ్మిన్) కి ఐజీ, ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. విద్యాలయం ప్రినిపాల్ డా. రాధిక, ఇతర కళాశాల యాజమాన్యం పరీక్షా కేంద్రం గురించి, ప్రతి రూముకి కేటాయించిన అభ్యర్థుల గురించి, పరీక్షల నిర్వహణకు వారి యొక్క ప్రణాళికల గురించి వివరించి, పోలీస్ శాఖ తరపున అందవలసిన సహకారం గురించి గౌరవ ఐజీకి, ఎస్పీకి తెలిపినారు. విద్యాలయం యాజమాన్యం మరియు పోలీస్ శాఖవారు సమన్వయం కలిగి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని అధికా రులు సూచించారు.

# బొల్లా అర్థరహిత, అసంబద్ధ ఆరోపణలు మానుకోవాలి

**– ఆధారాలు ఉంటే ఎవరిపై అయినా చర్యలు తీసుకుంటాం**
**– జీవీ, లావుపై ఆరోపణలు చేసే అర్హత బొల్లాకు లేదు**
**– స్మగ్లింగ్, భూకబ్జాలు, అవినీతిపై ఎదిగిన వ్యక్తి బొల్లా**
**– 2014లో డిగ్రీ, 2019లో నిశానీ చెప్పింది మరిచిపోతే ఎలా**
**– జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు**




**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కూటమి ప్రభుత్వం, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తోపాటు తనపై మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న అర్థరహిత, అసంబద్ధ ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు హెచ్చరించారు. వేలిముద్ర తప్ప ఏమీ తెలియనీ లారీ క్లీనర్ నుంచి అడ్డదారుల్లో ఎదిగిన బొల్లాకు వయసు పెరిగింది తప్ప ,బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో బొల్లా ఏం చేశాడు? తాను, జీవీ ఎమ్మెల్యేలుగా వినుకొండకు ఏం చేశామో ఎప్పుడైనా చర్చకు సిద్ధమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వినుకొండలో బొల్లా చేసిన ఆరోపణలపై మీడియాతో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మాట్లాడారు. తమ కుటుంబంలో చేపల వ్యాపారంలో 50ఏళ్ల నుంచీ ఉందని ఆ విషయం తానెక్కడా దాచలేదన్నారు. అదనంగా ఆవుల పెంపకం, సేంద్రీయ వ్యసాయం, వ్యాపారాలతో ఏం చేసినా న్యాయబద్ధంగా సంపాదిస్తున్నామన్నారు. బొల్లాలా కప్పల స్మగ్లింగ్ చేసి, అడ్డొచ్చిన వారిని లారీలతో తొక్కించి, 6 రూపాయల వడ్డీవ్యాపారాలతో ప్రజల రక్తం, పీల్చి, కనబడిన భూములనల్లా కబ్జా చేసి ఎదగలేదన్నారు. 4సార్లు పార్టీ మారిన బొల్లా తనపై పార్టీ మారనంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఎరువులు లేవని, సొసైటీల్లో ఏదో జరిగిందని, గుండ్లకమ్మలో ఇసుక అక్రమాలని, ఆస్పత్రుల్లో మందులు అమ్ముకున్నారని రోజుకో ఆరోపణ చేస్తున్న బొల్లా ఒక్కదానికైనా ఆధారాలు చూపించారా అని మండిపడ్డారు. ఇదే బొల్లా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దొండపాడు చెరువుల విషయంలో జేవీఎస్ సంస్థను బెదిరించి రూ. 5కోట్లు వసూలు చేశారని, బాధితులు మాట్లాడిన వీడియోలు ప్రదర్శించారు. కొండ వద్ద భూముల ఆక్రమణ, ఏబీఎం కాంపౌండ్లు భూముల కొనుగోలు, తిరుమల సంస్థపై వచ్చిన ఆరో పణలపై కావాలంటే ఆధారాలు చూపిస్తామన్నారు. 2014లో డిగ్రీ చదివా అని అఫిడవిట్ ఇచ్చిన బొల్లా 2019లో ఏం చదవలేదని పేర్కొన్నారని, అలాంటి వ్యక్తి తన డిగ్రీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అంటూ తన నాగార్జున వర్సిటీ నుంచి దూర విద్యలో చదివిన డిగ్రీ ధ్రువపత్రం చూపించారు. ఇప్పటికీ బొల్లా చేసే ఏ ఆరోపణకైనా ఆధారాలు చూపిస్తే చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, తాను చర్చకు సిద్ధమని, లేదంటే బొల్లా తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్‌లు పెసల వెంకటనారాయణ, సొసైటీ చైర్మన్ తిరుమల శెట్టి బాలయ్య, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

**– జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. సౌత్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని నల్లపాడు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఎస్పీ వకుల్ జిందాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను సమగ్రంగా సందర్శించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన భౌగోళిక మ్యాప్ పరిశీలన చేసి, ప్రాంతాల వారీగా కేసుల నమోదు వివరాలను, శాంతి భద్రతలకు సంబంధించిన పలు విషయాల గురించి విశ్లేషించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించి, స్వీయ పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ మరియు నవీకరణ గురించి పోలీస్ సిబ్బందితో మాట్లాడి, ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరించేందుకు కృషి చేయాలని పోలీస్ సిబ్బందికి, అదే విధంగా కేసుల నమోదు విధానాన్ని పర్యవేక్షిస్తూ, పెండింగులో ఉన్న కేసుల పురోగతిని వేగవంతం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రిసెప్షన్ లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి ప్రజల పట్ల పోలీసులు ప్రవర్తించే తీరు, వారి నుండి ఫిర్యాదులు స్వీకరించే విధానం, పోలీస్ అధికారుల దృష్టికి ఫిర్యాదులు తీసుకెళ్లే విధానం తెలుసుకుని, ఫిర్యాదుల స్వీకరణ, వాటిని పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పాటించవలసిన పారదర్శకత గురించి వివరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి, అవి నిరంతరం సక్రమంగా పని చేసే విధంగా సరైన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కేసుల్లో సీజ్ చేసిన వాహనాల విడుదల ప్రక్రియను పరిశీలించి, దానిని చట్టపరమైన నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే, పోలీస్ అధికారులు, సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, విధుల్లో మరింత జాగ్రత్త, క్రమశిక్షణ, పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. ప్రజలకు భరోసా కల్పించే విధంగా వారి సమస్యలకు సకాలంలో స్పందిస్తూ, పరిష్కారం చూపే దిశగా కృషి చేసి ఆదర్శంగా నిలపడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాటు సౌత్ డిఎస్పీ భానోదయ , ఎస్బి సీఐ అలహరి. శ్రీనివాస్ , నల్లపాడు సీఐ వంశీధర్ , ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్టుబడులు తగ్గాలి... లాభదాయకత పెరగాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు తగ్గాలని, రైతులకు లాభదాయకత పెరగాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రాథమిక రంగాల శాఖలతో సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల శాఖలు నూతన ఆవిష్కరణలు దిశగా అడుగులు వేస్తూ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో లాభదాయకత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక రంగాల్లో ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలించాలని సూచించారు. ఏ అంశాన్ని సాధారణంగా తీసుకోరాదని, భవిష్యత్తులో అవసరాలను ముందుగా గుర్తించాలని స్పష్టం చేశారు. శాఖలకు సంబంధించి సమయానుసారం పురోగతి తెలియజేయాలని ఆదేశించారు. పంటల విధానం (క్రాప్ పాటర్న్) మ్యాపింగ్ ను తయారు చేయాలని ఆదేశించారు. ఉత్తమ విధానాలను డాక్యుమెంట్ చేయాలని అన్నారు. స్థూల విలువ ఆధారిత పెంపుకు అవకాశాలు పెంపుదలకు కృషి చేయాలని ఆదేశించారు.

వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు 43 సూచికలు ఉన్నాయన్నారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వ్యవసాయ ఉత్పాదకత, విస్తరణ రంగాల్లో అధిక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి పంట వారిగా ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత ఏడాది శత శాతం లక్ష్యాలు సాధించే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. రైతులు మొక్క జొన్న, మినప పంటలకు మారుతున్నారని చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మాంసం, పాలు, గుడ్లు ఉత్పాదకత పెంపుకు దృష్టి సారిస్తున్నామన్నారు. కృత్రిమ గర్భధారణ పద్ధతులను ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. పశుదాన పెంపుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శేషశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, జిల్లా అటవీ అధికారి, జలవనరులు శాఖ పర్యవేక్షక ఇంజనీర్, భూగర్భ జలవనరులు శాఖ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు, ఏపి ఎం.ఐ.పి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుంది

**– పట్టణంలోని గడియార స్థభం సెంటర్‌లో వాణిజ్య దుకాణాలను పరిశీలన**

**– జీఎస్టి తగ్గింపు పై అవగాహన కల్పించిన శాసనసభ్యులు కన్నా**






**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

జీఎస్టీ మార్పులతో కుటుంబానికి నెలకు రూ. 3 వేల నుంచి రూ. 5 వేల వరకు ఆదా అవుతుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలను ఆయన పరిశీలించారు. వ్యాపారస్తులతో మాట్లాడారు జీఎస్టి తగ్గింపుతో వ్యాపారాలు మెరుగుపడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారుల ఇబ్బందులు, వసూళ్లలో తేడాలపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే జీఎస్టీ తగ్గింపు సాధ్యమైందన్నారు. వ్యాపార వర్గాలకు ఇది ఊరటనిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో వర్క్‌షాప్ ఆన్ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు 'సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏం ఎస్ ఎం ఏఇ ల అభివృద్ధికి దోహదపడేలా రూపొం దించబడింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏం ఎస్ ఎం ఇ ల అభివృద్ధిలో నిర్లక్ష్యం దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా మారుతోందని, అమెరికా, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాల నుండి మనం కీలక పాఠాలు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఆహారం లేక ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాలు అనతి కాలంలోనే అభివృద్ధి చెందాయని అన్నారు. కార్యక్రమం లో స్థానిక వ్యాపారులు, ఎం ఎస్ ఎం ఇ యజమానులు, అధికారులు పాల్గొన్నారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సులభతలు, జీఎస్టీ సేవింగ్స్ గురించి వివరణాత్మక చర్చ జరిగింది. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రసంగిస్తూ ఎం ఎస్ ఎం ఇ లు దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభం. కానీ, క్షేత్రస్థాయిలో చిన్న వ్యాపారులకు రుణ సహాయం, అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ఉంది. ఇది ఎం ఎస్ ఎం ఇ లను 'నేల విడిచి సాగు' చేస్తున్నట్లుగా ఉంది . భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో రాజకీయ నాయకులతో పాటు అధికారులు కూడా చిత్త శుద్ధితో పని చేయాలి అని అన్నారు అమెరికా, రష్యా వంటి దేశాలు ఎం ఎస్ ఎం ఇ లకు ఎస్ ఎం ఇ అని అక్కడ పిలుస్తారు) అందిస్తున్న మద్దతును ఉదాహరణగా చెప్పారు. అమెరికాలో ఎస్ ఎం ఇ ఆర్థిక వ్యవస్థలో 99% భాగస్వాములు, మొత్తం ఉద్యోగాలలో 47% సృష్టిస్తాయి. వరల్డ్ బ్యాంక్ మద్దతుతో ఎస్ ఎం ఇ కు ఫైనాన్సింగ్, ట్రైనింగ్ ప్రోగ్రా మ్‌లు అందుబాటులో ఉన్నాయి, ఇది వారి ప్రొడక్టివిటీని పెంచుతుంది. రష్యాలో 6 మిలి యన్‌కు పైగా ఎస్ ఎం ఇ ఉన్నాయి, మరియు ప్రభుత్వం 'వన్–స్టాప్ షాప్' సర్వీస్‌లు, కాన్సెషనల్ లెండింగ్ ప్రోగ్రామ్‌లు ద్వారా మద్దతు ఇస్తోంది. 2025లో రష్యన్ ప్రభుత్వం ఎస్ ఎం ఇంకు ఎక్స్‌చేంజ్ లిస్టింగ్ ఖర్చులకు 15 మిలియన్ రూబుల్స్ వరకు సబ్సిడీలు ఆమోదించింది. "ఈ దేశాలు చిన్న వ్యాపారులకు సులభమైన రుణాలు, ఆవిష్కరణలు ప్రోత్సహిస్తూ ఆర్థిక వృద్ధిని సాధిస్తున్నాయి. మనం కూడా ఇలాంటి మోడల్స్‌ను అనుస రించి, లను బలోపేతం చేయాలి అని ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమం ఏం ఎస్ ఎం ఇలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసి, జి ఎస్ టి సేవింగ్స్ గురించి అవ గాహన కల్పించింది. స్థానికులు ఈ బ్రోచర్‌ను స్వాగతించుతూ, ప్రభుత్వ మద్దతు మరింత పెరగాలని కోరారు.

# పరిశ్రమల అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేయండి

**– జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అందించిన భూముల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నష్టాల్లో నడుస్తున్న పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి సాయం అందించగలిగే అవకాశాలను అన్వేషించాలన్నారు స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్ హాలులో పరిశ్రమల శాఖ, నైపుణ్యాభివృద్ధి శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండు శాఖల సిబ్బంది, కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు మార్కెట్ లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంపై నైపుణ్యాభివృద్ధి శాఖ దృష్టి సారించాలన్నారు. శిక్షణ పొందిన అభ్యర్థు లందరికీ 100% ప్లేస్‌మెంట్ దక్కేలా చూడాలన్నారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఎల్.డి.ఎం రాంప్రసాద్, డి ఆర్.డి.ఏ అసిస్టెంట్ పీడీ ఆర్ ప్రతాప్, జిల్లా పరిశ్రమల అధికారి నవీన్, జె.డ్.ఎం. ఏ.పీ.ఐ.ఐ.సీ డాక్టర్.ఎల్.ఎం. నరసింహారావు, జిల్లా అదనపు నైపుణ్య అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో పాటు అవయవదానం చేయండి ప్రాణదాతలు కండి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండల గ్రామంలోని అశోక పబ్లిక్ స్కూల్ నందు పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తదనంతరం రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్ వి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ జాతి పిత గురించి దేశానికి వారు చేసిన సేవలు గురించి వివరించారు. అలానే ఈరోజు లాల్ బహుదూర్ శాస్త్రి పుట్టినరోజు కనుక నివాళులర్పించి అప్పులతో చనిపోయిన ఏకైక ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి అని, ప్రజల్లో రక్తదానం గురించి ప్రజల్లో ఇంకా అవగాహన పెంచాలని అవయవదానం గురించి అందరకు అవగాహన కల్పించి మనిషి మరణించిన వారు అవయవాలు బతికే ఉంటాయని ఇంకొక ప్రాణం దానం చేసిన వారు అవుతారని రోటరీ క్లబ్ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య, పెదనందిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్నం శ్రీనివాసరావు, కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, కోశాధికారి కోడూరి నాగేశ్వర రావు, సభ్యులు పోపూరిలక్ష్మీనారాయణ రావి సత్యనారాయణ,నవత సాంబశివరావు, వైరమణయ్య, గూడూరి వీరయ్య, విద్యాసాగర్ గుప్తా, షేక్ మస్తాన్వలి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిరంతరం పని చేస్తూ, రోడ్లన్ని శుభ్రం చేస్తూ, చెత్త చెదరాలను ఎప్పటికప్పుడు తీసివేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను పెదనందిపాడు ఇంచార్జి ఎంపీడీఓ స్వామి రెడ్డి సన్మానించారు. గురువారం పెదనందిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా జాతి పిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశం లో పాల్గొన్న స్వామి రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల పని చాలా కష్టంతో కూడుకున్న పని అని, వారు చేసే పని విలువ కట్ట లేనిదని అయన చెప్పారు. గ్రామం పరిశుభ్రంగా లేకపోతే ఎక్కడి చెత్త అక్కడే ఉండి అందరూ అనారోగ్యం పాలవుతారని తెలిపారు. గ్రామం అందరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తదనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి పద్మారావు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనుల విందుగా జరిగిన దసరా ఉత్సవాలు

**– రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ పద్మజ**

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు కనుల విందుగా జరిగాయని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర డైరెక్టర్ యం పద్మజ అన్నారు. నగరంలోని శిల్పకళా వేదికలో గురువారం జరిగిన దసరా ఉత్సవాల ముగింపు సమావేశంలో ఆమె ప్రసంగించారు. తెలుగు సాంస్కృతిక విభాగం దసరా ఉత్సవాలలో భాగంగా చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. డైరెక్టర్ పద్మజ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించడానికి శిల్పకళా వేదిక దోహదపడుతుందన్నారు. పది రోజుల పాటు పోటీల్లో పాల్గొన్న చిన్నారులను ఆమె అభినందించారు.



# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో ప్రజలకు అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ తెలిపారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో, విద్యుత్ కొనుగోలులోవిద్యుత్ వెయ్యి కోట్లు ఆదా వచ్చిందని, విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఫలితంగా వారి జీవన శైలి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ట్రాక్టర్లు వ్యవసాయ పరికరాలు పై నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ పరికరాల పై జీఎస్టీ తగ్గటంతో అన్నదాతలు ప్రజలకు అన్నదాతలు మేలు జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అనుభవంతో మన రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని దానితోపాటు ప్రజలకు సంక్షేమాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల మున్సిపల్ ఆఫీస్ నందు ఉదయం 11 గంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జిఎస్టి 2.0 క్రింద సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ లో భాగంగా ప్రతి కుటుంబానికి పేద మధ్య తరగతి వర్గాలకు తక్కువ జీఎస్టీ రేట్లు వర్తిస్తాయని అసిస్టెంట్ కమిషనర్ రాష్ట్ర పన్నులు పిడుగురాళ్ల శ్రీ పి నారాయణ శాస్త్రి గారు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాష్ట్ర పన్నులు శ్రీ పి శేషగిరి గారు, నోడల్ ఆఫీసర్ ఎస్ కే ఇమ్రాన్ ఖాన్ గారు, స్పెషల్ జిఎస్టి ఆఫీసర్ టీ పీటర్ బాబు గారు ఇతర సిబ్బంది అవగాహన కార్యక్రమం జీఎస్టీ ఫలాలు చేరువ చేయడానికి వివిధ విభాగాల అధికారులతో మరియు వ్యాపార సంస్థల అసోసియేషన్లతో, ఆడిటర్లు, అకౌంటెంట్లు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# కమీషనర్ గా అప్పలనాయుడు బాధ్యతల స్వీకారం



**తెనాలి, మేజర్ న్యూస్ :**
తెనాలి మున్సిపల్ కమీషనర్‌గా రామ అప్పలనాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జ్ కమీషనర్ శ్రీ కాంత్ ఆయనకు బాధ్యతలను అప్పగించారు. విజయనగరం జిల్లా రాజాం మున్సిపాలిటీలో గ్రేడ్ – 1 కమీషనర్ గా పనిచేస్తూ బదిలీపై ఆయన తెనాలి కమీషనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య మెరుగుదలతో పాటు పురపాలన అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తొలుత ఆయన సుల్తానాబాద్ లోని కుమార్ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన కమిషనర్ ను వివిధ విభాగాల అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆటో డ్రైవర్లుకు అండగా కూటమి ప్రభుత్వం

**– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల మేజర్ న్యూస్ :** వాహన మిత్ర ద్వారా రాష్ట్రంలోని 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది శుక్రవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, అన్నీ వర్గాల సంక్షేమం పరుగులు పెడుతోందని ఆయన పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్‌హిట్‌గా సంక్షేమాన్ని అందిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాహన మిత్ర నగదు జమ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గ ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక రింగ్ రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరుగుతోందని ఆయన చెప్పారు. అనంతరం మానుకొండ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు

**– జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఊరట – అబద్ధపు ఆరోపణలు చేయకుంటే నిద్రపట్టని పరిస్థితుల్లో బొల్లా**

**– లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ – సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జీవి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య న్యూరో :** రాష్ట్రంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టిస్తుందని ఏపీ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైకాపా అయిదేళ్లలో చేసిన సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిన్నరలోనే అధిగమించడమే అందుకు నిదర్శనం గా పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రధానమంత్రి హామీ మేరకు కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీఎస్టీ 2.0లోసామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎన్నో విధాలుగా ఊరట, ప్రయోజనం లభిస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో అనారోగ్యం బారినపడి వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం ఆయన కొత్తపేటలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. 49మంది లబ్ధిదారులకు రూ. 31.89 లక్షల విలువైన చెక్కులు అందించారురు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1036 మందికి 7 కోట్ల 18 లక్షల 496 రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పారు. గతం కంటే చాలా వేగంగా, సరళంగా సీఎంఆర్ సాయం అందిస్తున్నామనడానికి ఇదే ఉదారణ అన్నారు. అత్యవసర కేసుల్లో ముందే లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేస్తున్నట్లు చెప్పారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెస్తున్న రూ. 25 లక్షల ఆరోగ్య బీమాతో కిడ్నీ, లివర్, గుండె సహా ఏ అనారోగ్య సమస్య ఉన్నా కార్పొరేట్ వైద్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆస్పత్రులకు మంచి రోజులు :**
కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఏడాదిన్నరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బందినీ అందుబాటులో ఉంచామన్నారు చీఫ్‌విప్ జీవీ. గతంలో వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 20 మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు రోజుకు 350–400 మంది వరకు వస్తున్నారని, ఉత్తమ వైద్య సేవలు అందించి నాణ్యమైన మందులను ఇస్తున్నారన్నారు. అర్హత కలిగిన వైద్యులు మంచి వైద్యం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తాం :**
కూటమి ప్రభుత్వం, తనపై, ప్రభుత్వ ఆస్పత్రులపై ఇష్టానుసారం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తామన్నారు చీఫ్‌విప్ జీవీ. బొల్లాకు గుండె,



మధుమేహం, బీపీ వంటి చాలా సమస్యలు ఉన్నాయని, ఎప్పుడు వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తామని చురకలు వేశారు. ప్రభుత్వ ఆస్పత్రులపై విష ప్రచారం చేయడం తగదని, బొల్లా బ్రహ్మనాయుడు రోజూ ఎన్డీఏ ప్రభుత్వంతో పాటు తనపై అసత్య ప్రచారాలు, విమర్శలు చేస్తున్నారని, అవి చేయకపోతే ఆయనకు నిద్రపట్టదని ఎద్దేవా చేశారు.

**జీఎస్టీ 2.0తో ప్రజలకు ఎంతో ప్రయోజనం :**
ఇదే సమయంలో జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్యతరగతికి ఎంతో ప్రయోజనం చేకూరుతోందని అన్నారు చీఫ్‌విప్ జీవీ. నిత్యావసర సరకుల ధరలు తగ్గుతున్నాయని, రోజూ వాడుకునే టూత్ పేస్టులు, బ్రష్‌లు, సబ్బులపై 13%పన్ను తగ్గించారన్నారు. ఔషధాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5%కి తగ్గించడం ఒక ఎత్తయితే క్యాన్సర్ సహా అరుదైన వ్యాధులకు సంబంధించిన 33 రకాల ప్రాణరక్షక మందులపై పన్నును పూర్తిగా తొలగించడం చరిత్రాత్మకమని చెప్పారు. దుస్తులపై 12 శాతం పన్ను విధించేవారని, ఇప్పుడు దానిపై కూడా 7% తగ్గించారని తెలిపా రుట్రాక్టర్లపై సగటున రూ. 40 వేలు, చిన్న కార్ల కొనుగోలుపై రూ. 70 వేలు, ద్విచక్రవాహనాలపై రూ. 8 వేల వరకు తగ్గించారన్నారు. ఏసీలపైనా పన్ను తగ్గించడంతో మధ్యతరగతీ వాటిని కొనుగోలు చేసే శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణలను రాష్ట్రంలో సీఎం చంద్రబాబు సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు.

# మానవత్వం చాటుకున్న మాచర్ల పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకర్





**రెంటచింతల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణ సిఐ పచ్చిపాల ప్రభాకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం సాయంత్రం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ సమీపంలో దుర్గికి చెందిన వ్యక్తి మద్యం మత్తులో తన కారును అతివేగంగా నడుపుతూ నకరికల్లుకు చెందిన నాగూర్ వలి కుటుంబ సభ్యులతో కలిసి నాగార్జునసాగర్ వెళ్లి వస్తూ మాచర్ల నెహ్రూ నగర్ సమీపంలో టీ తాగేందుకు ఆటో ఆపి రోడ్డు పక్కన నిలిచి ఉన్న నాగూర్ వలిని అతివేగంతో మద్యం మత్తులో ఢీ కొట్టాడు. దీంతో వలి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో పడి ఉన్నాడు అక్కడ ఉన్నవారు వైద్యశాలకు తరలించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ సమయంలో అటుగా వెళ్తున్న మాచర్ల పట్టణ సిఐ పచ్చిపాల ప్రభాకర్ వెంటనే తన వాహనాన్ని ఆపి, గాయపడిన వ్యక్తిని స్వయంగా తన వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం గమనించిన అక్కడ ప్రజలు సీఐ చూపిన మానవత్వానికి అభినందనలు తెలిపారు. సహజంగా పోలీసులంటే సమాజంలో భయం, వ్యతిరేక స్వభావాలు ఉంటాయి. కానీ వారిలో కూడా మానవత్వం ఉంటుందని గమనించిన ప్రజలు సీఐ మంచితనంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వృద్ధుల అనుభవం యువత ముందడుగు వేయడానికి కీలక పాత్ర పోషిస్తాయి

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** వృద్ధుల అనుభవం యువత ముందడుగు వేయడానికి కీలకపాత్ర పోషిస్తాయని, వృద్ధులను భారంగా భావించవద్దని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మేడా రాధాకృష్ణ అన్నారు. భారత ప్రభుత్వము, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ, మేర యువ భారత్, గుంటూరు మరియు జన చైతన్య సమితి అద్వర్యంలో గత మూడు రోజులుగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పెదకూరపాడు మండలం పాటిబండ్లలోని కారుణ్య వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవించాలని, వృద్ధుల సంరక్షణ సామాజిక బాధ్యత అని అన్నారు. మండల టిడిపి నాయకులు పాటిబండ్ల రాజారత్నం మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో అనేక దశలు, ఇబ్బందులు దాటి ముందడుగు వేసిన పెద్దలు చెప్పే మాటలను ఆచరించడం ద్వారా యువ తరం తమ లక్ష్యాలను సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పెద్దలు వారి అనుభవాలను పంచుకోగా, వృద్ధులు చేయగలిగిన సులువైన రోజు వారి వ్యాయమ ప్రక్రియలను రాధాకృష్ణ వృద్ధులు, యువతతో చేయించారు. వృద్ధులు, యువత కలసి ఆటలు పాటలతో ఉత్సాహం గా ఈకార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వృద్ధాశ్రమ మేనేజర్ ఆచంట హనుమంతరావు (రాము), జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివ రావు, షేక్ మాబు, పాటిబండ్ల రత్తయ్య, దాసరి హాసిని దయానా, గుడిపూడి హారిక, పాటిబండ్ల జోసెఫ్, గుడిపూడి రాజశేఖర్, బొంత బుజ్జి బాబు, దాసరి కారుణ్య బాబు, రాగిడి



ప్రేమ్ కుమార్, గోగులపాటి సజీవ్ రూప్, గుడిపూడి అఖిల్ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును వృద్ధుల చేత కట్ చేయించి, కేక్, పండ్లు పంపిణీ చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టడం దుర్మార్గం

**– వి సి కె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె జయసుధ**



**పాత గుంటూరు, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత అందరికీ సర్వహక్కులు అందరికీ సర్వహక్కులు సమాన హక్కులు ఉండాలని కాంక్షించిన మేధావి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చిత్తూరు జిల్లా వెదుళ్ల కుప్పం మండలం దేవలం పేటలొ నిప్పు పెట్టి తగల పెట్టడం అత్యంత దుర్మార్గమని వి సి కె పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ అన్నారు. స్థానిక గుంటూరు లాడ్జి సెంటర్ నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నాడు పలు ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పు పెట్టటాన్ని తీవ్రంగా ఖండించారు. వక్తలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహన్ని తగలబెట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేయకుండా తగలబెట్టకుండా ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాసంఘాల నాయకులు పాటిబండ్ల కోటేశ్వరావు మల్లెల వెంకట్రావు నల్లపు నీలాంబరం సాధు మాల్యాద్రి డెన్నిస్ రాయ్ ఓర్స్ ప్రేమ రాజు వద్దిముక్కల సురేష్ తాటికొండ నరసింహారావు ఎంఏఎస్ రహిమాన్ లాయర్ శ్రీనివాసరావు మంచిర్యాల జోసెఫ్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు

# తగ్గిన యంత్ర పరికరాల ధరలు

**– జీఎస్టీ మార్పుతో రైతాంగానికి మేలు**
**– జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి తో రైతాంగానికి మేలు జరుగుతుందని యంత్ర పరికరాల ధరలు దిగివచ్చాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు అన్నారు శుక్రవారం ముప్పాళ్ల మండల పరిధిలోనికి మాదల గ్రామంలో ఆయన పర్యటించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కొత్త జీఎస్టీ తో వివిధ రకాల యంత్ర పరికరాలపై తగ్గిన జి ఎస్టి గురించి వివరించారు. రైతులు ముఖ్యంగా వినియోగించే యంత్ర పరికరాలైన మినీ ట్రాక్టర్లు, రోటోవేటరు, పవర్ టిల్లర్ల పై జిఎస్టి 12 శాతం నుండి 5 శాతం కు, మినీ ట్రాక్టర్ల టైర్లు, విడిభాగాలు 18 శాతం నుండి 5 శాతం కు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం మరియు స్ప్రింక్లర్లు 12 శాతం నుండి 5 శాతం కు, టార్పాలిన్ ,శిల్పాలిన్ పట్టలపై 12 శాతం నుండి 5% కు తైవాన్ స్ప్రేయర్స్ అలాగే ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభించి ఊరిలో ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ వ్యవసాయ సంచాలకులు రవిబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులకి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వ్యవసాయ పనిముట్లు మరియు పురుగుమందులు తక్కువ రెట్లలో అందుబాటులో ఉంటాయి అని తెలిపినారు. రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగించుకోవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డి , సహకార సంఘ ప్రెసిడెంట్ పోలీరాజు, గ్రామ సర్పంచ్ తిరుమలశెట్టి సైదుబాబు, స్థానిక నాయకులు బత్తుల నాగేశ్వరరావు, మధు బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ శేషు బాబు, పంచాయతీ సెక్రటరీ శివాజీ, జి నీలిమ , మరియు రైతులు పాల్గొన్నారు.






# ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**ఈపూరు మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ వేదికలో MLA జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ , వారి సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గాలి నాణ్యత మెరుగుదల చర్యలు వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ పరిధిలో గాలి నాణ్యత ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కాలుష్య నివారణ చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం ( ఎన్ సి ఏపీ) ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిపై జరిగిన జిల్లా స్థాయి అమలు కమిటీ (డి ఎల్ ఐ సి)సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తో కలిసి సమీక్షించారు. ఎన్ సీ ఎపీ ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో కాలుష్య నివారణకు రహదారుల అభివృద్ధి, మొక్కలు నాటే పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించి, అధికారులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం ద్వారా నగరంలో కాలుష్య నియంత్రణకు మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించి గాలి నాణ్యత ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెడికల్ క్లబ్ రోడ్డు, పొన్నూరు రోడ్డు బీటీ పనులకు, మియావాకి ప్లాంటేషన్ కు రూ. 3.56 కోట్లతో అందించిన ప్రతిపాదనలకు ప్రాథమికంగా సమావేశంలో ఆమోదించారు. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నసీనా బేగం, డీఎఫ్ఓ హిమ శైలజ, డిటిసి సీతారామిరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, నగరపాలక సంస్థ ఇంచార్జ్ ఎస్ఈ సుందరరామిరెడ్డి, సిపిసిబి కన్సల్టెంట్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

# రూ.కోటి 35 లక్షలతో వెల్దుర్తిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**– దశాబ్దాలుగా పడకేసిన మౌళిక వసతులకు మోక్షం**
**– చెంచు కాలనీలో 20 లక్షల తో సిసి రోడ్లు**
**– వెల్దుర్తి గ్రామంలో 65 లక్షలతో సిసి రోడ్లు**
**– 25 లక్షలతో గొట్టిపాళ్ల డొంక రోడ్డు, 15 లక్షలతో డొంక పొలం బాటల నిర్మాణం ప్రారంభం**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో దశాబ్దాలుగా నిరీక్షణలో ఉన్న మౌళిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. దాదాపు రూ. 1 కోటి 35 లక్షల రూపాయల నిధులు మంజూరవ్వడంతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పొలం బాటల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. చెంచుకాలనీలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, వెల్దుర్తి గ్రామంలో రూ. 65 లక్షలతో సీసీ రోడ్లు, నడిమి డొంక పొలం బాటకు రూ. 15 లక్షలు, గొట్టిపాళ్ల డొంక పొలం బాటకు రూ. 25 లక్షల నిధులతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యక్షంగా సమీక్షించారు. గ్రామ పార్టీ నాయకులతో కలిసి ప్రతి పనిని పరిశీలించిన ఆయన, గుత్తేదారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా పొలం బాటల పనులను స్వయంగా కాలినడకన తిరిగి పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ పర్యటనలో టీడీపీ సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి, వెంకటరెడ్డి, యువ నాయకులు జూలకంటి నాగార్జున రెడ్డి, అక్కిరెడ్డి, కేసిరెడ్డి హనిమిరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. దశాబ్దాలుగా ఆలస్యమైన మౌళిక వసతుల పనులకు కూటమి ప్రభుత్వం ద్వారా నూతన జీవం లభించిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలి

**– ఎరువుల బ్లాక్ మార్కెట్లో తరలించిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు**
**– వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు తో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**

రైతులకు కావలసిన యూరియా, డిఏపి ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఆయన దృష్టికి వచ్చిన ఎరువుల సమస్యలపై శుక్రవారం వ్యవసాయ కమిషనర్ ఢిల్లీ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావులతో చీఫ్ విప్ జీవీ ఫోన్ కాల్ లో మాట్లాడారు. రైతు పంట సాగు అవసరాన్ని బట్టి ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీ వద్ద ఎరువులు తీసుకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించిన, అధిక ధరలకు విక్రయించిన, ఒకరికి ఎక్కువ మొత్తంలో ఎరువులు ఇచ్చిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్నాడు జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడ



రైతులు కావాల్సిన ఎరువులు కొరత లేకుండా పంట సాగు చేసుకునే ప్రతి రైతుకు అవసరాన్ని బట్టి ఎరువులు అందించాలన్నారు. అనంతరం వినుకొండ నియోజకవర్గంలోని సొసైటీ సీఈవో లతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని సొసైటీలో రైతులకు ఎరువులు అందించాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సొసైటీ పరిధిలోని రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకుంటున్న C M సహాయనిధి MLA జీవి



**ఈపూరు మేజర్ న్యూస్ :** పేదల పాలిట పెన్నిధి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ నియోజకవర్గం శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చేతుల మీదగా ఈపూరు మండలం గుండేపల్లి గ్రామ వాసి చింత నాగరాజు కి సీఎం సహాయ నిధి చెక్కును గ్రామ నాయకుల సమక్షంలో అందించడం జరిగింది. నాగరాజు నా యొక్కపరిస్థితిని గ్రహించి గ్రామస్తులు ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు కు చెప్పగా ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి ద్వారా నాకు డబ్బులు వచ్చే విధంగా చేసినందుకు సీఎం కు ప్రభుత్వ చీఫ్ ఆంజనేయాలకు ధన్యవాదాలు తెలియపరిచారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**ఈపూరు మేజర్ న్యూస్ :**



రోడ్డు ప్రమాదం ఒకరు మృతి చెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన వినుకొండ సమీపంలోని బాలాజీ ఎస్టేట్ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వినుకొండ పట్టణంలోని ఇసుకవాగు బజార్‌లో నివాసం ఉంటున్న ఉప్పల పాటి రామాంజనేయులు, కార్తీక్ అన్నదమ్ములు వ్యక్తిగత పనుల నిమిత్తం శావల్యాపురం వైపు వెళ్తుండగా బాలాజీ ఎస్టేట్ సమీపంలో స్పీడుగా వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీ కొట్టింది దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి వారి నీ తరలిస్తుండగా మార్గం మధ్యంలో రామాంజనేయులు మృతి చెందగా అతని తమ్ముడు కార్తీక్ కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

## కారు అద్దాలు పగులగొట్టి భారీ చోరీ

**– కొల్లిపర మండలంలోనూ భారీ చోరీ**

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గంలో ఒకేరోజు రెండు భారీ చోరీ జరగడం, భారీ స్థాయిలో బంగారం నగదు దోచుకోవటం తీవ్ర కలకలం రేకెత్తించింది. పట్టణంలోని చెంచుపేట లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ వద్ద కారు అద్దాలు ధ్వంసం చేసి విలువైన ఆభరణాలు, నగదుతో ఉన్న బ్యాగును గుర్తు తెలియని దుండగులు అపహరించుకు వెళ్లారు. కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో ఓ ఇంటిలో చొరబడి బీరువా తాళాలు పగలగొట్టి సుమారు రూ. 10 లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు. ఇటీవల కాలంలో దొంగతనాలు జరగడం తగ్గింది అనుకుంటున్నా సమయంలో ఒకేరోజు నియోజకవర్గంలో రెండు భారీ చోరీలు జరగటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి శ్రీరామ్ శాంతిరాజు గురువారం రాత్రి చెంచుపేటలోని ఒక ఫంక్షన్ హాల్ లో వివాహానికి హాజరయ్యేందుకు వచ్చారు. తిరిగి వెళ్లే సమయంలో కారు వద్దకు వచ్చి చూడగా అద్దాలు ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించారు. కారులోని బ్యాగ్ మాయమైనట్లు గుర్తించారు. బ్యాగులో మూడు ఆపిల్ ఫోన్లు, రూ. 5 లక్షల నగదు, 100 గ్రాముల బంగారు ఆభరణాలు, పాస్‌పోర్ట్, క్రెడిట్ కార్డ్, విలువైన ఫోన్లు ఉన్నట్లు త్రీ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కొల్లిపర మండలంలో గురువారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో భారీ చోరీ జరిగింది. కొల్లిపర మండలం తూములూరులో భారీ చోరీ జరిగింది. మోటూరు మధుసూదనరావు ఇంట్లో బీరువా తాళాలు పగులగొట్టి సుమారు రూ. 10 లక్షలు విలువ చేసే ఆభరణాలు దోచుకు వెళ్లారు. మధుసూదన రావు రాజోలులో రైస్ మిల్ నడుపుతూ ఉండగా, ఆయన భార్య పిల్లలు పండక్కి నరసరావుపేట వెళ్లారు.

ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించిన స్థానికులు వారికి సమాచారం ఇచ్చారు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా తాళాలుపగలగొట్టి అందులో ఉన్న 96 గ్రాముల ఆభరణాలు మాయమైనట్లు గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొల్లిపర ఎస్సై కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మధుసూదనరావు మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళమని, ఇంట్లో చోరీ అయినట్టు పోలీసులు పోన్ చేసి చెబితేనే తెలిసిందన్నారు. ఇంటికి వచ్చి చూడగా బంగారం పోయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఒకే రోజు ఇంత పెద్ద మొత్తంలో చోరీ జరగడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.

## నకరికల్లు పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించిన డిఎస్పి హనుమంతరావు

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం చల్లగుల్లలో గంజాయి రవాణా జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా పల్నాడు జిల్లా ఎస్పి బి కృష్ణారావు ఉత్తర్వుల మేరకు ఎస్ టి పి ఓ సత్తనపల్లి ఎం హనుమంతరావు డిఎస్పి పర్యవేక్షణలో సత్తెనపల్లి రూరల్ సీఐ పీ కిరణ్ నకరికల్లు ఎస్ ఐ కే సతీష్ బాబు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారు 3/10/25 ఉదయం ఎనిమిది గంటలకు జరిగిన ఆపరేషన్లు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో కగ్గ శ్రీనివాసరావు బడ్డీ కొట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గుర్తించి వారిని చుట్టుముట్టు పట్టుకున్నారు. ఈ ఆపరేషన్లో మొత్తం 17 మంది పాల్గొనగా తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి పది కేజీల గంజాయి ఒక టీవీఎస్ జూపిటర్ స్కూటీ మరియు ఐదువేల రూపాయల నగలు స్వాధీనం చేసుకున్నారు స్వాధీనం చేసుకున్న గంజాయి నమూనాలను పౌరాణిక పరీక్షలకు పంపించడం జరుగుతుంది. డి.ఎస్.పి హనుమంతరావు తెలిపారు చాకచక్యంగా గంజాయి నూతన పట్టుకున్నందుకు సీఐ కిరణ్ ఎస్ఐ సతీష్ సిబ్బందిని ఆయన అభినందించారు ఎస్పీ తో మాట్లాడి వారికి రివార్డు ప్రకటిస్తామని తెలియజేశారు నేరస్థుల వివరాలు నర్రా హనుమంతరావు గణపవరం పెంటకోట శంకర్రావు గ్రామం విశాఖపట్నం ఖడ్గ శ్రీనివాసరావు కాపర్తి మల్లికార్జునరావు



పులిచింతల ఆగయ్య వినోద్ బీహార్ నాయక్ చేజర్ల సాదుపాటి శ్రీనివాసరావు బండారు హనుమంతరావు కొండమోడు ఆవుల పెద్ద సాంబయ్య చోట పాపాయి పాలెం, కాగా మిగతా ఎనిమిది మంది ముద్దాయిలు పరారీలో ఉన్నారు వారిలో ఇద్దరు ఒడిస్సా రాష్ట్రం చెందినవారు త్వరలో వారిని కూడా పట్టుకుంటామని డిఎస్పి తెలిపారు.

## డా. స్వర్ణ నాగరాజు కి మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్‌మెంట్ అవార్డు

**నరసరావు పేట మేజర్ న్యూస్ :** నరసరావు పేట పట్టణంలో ఉత్తమ సామాజిక సేవలు అందిస్తున్న మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వర్ణ నాగరాజు కి అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి నాడు త్రేతాయుగ్ ఫౌండేషన్ వారు మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్ మెంట్ అవార్డుని ప్రధానం చేశారు. అత్యుత్తమ అంకితభావంతో అచంచల నిబద్ధత సామాజిక సేవ రంగంలో విశేష కృషి చేసుకుంటూ నిత్యం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు మరియు అవసరమైన వారికి రక్తదాన కార్యక్రమాలు ఇవే కాక నిస్వార్ధమైన అంకిత భావంతో సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రస్తుత సమాజంలో యువతకు ఆదర్శంగా నిలుస్తు ఉన్నటువంటి డా. స్వర్ణ నాగరాజుకి మహాత్మా గాంధీ జయంతి నాడు మహాత్మా గాంధీ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డుని ప్రధానం చేస్తున్నట్లు త్రేతయూగ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞాత్ సింగ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు అందరూ సహకారాలు అందించబట్టే నిస్వార్ధంగా సేవ చేయగలుగుతున్నాను :– డా. స్వర్ణ నాగరాజు నిస్వార్ధంగా ఎటువంటి లాభపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్నామంటే అది కేవలం దాతలు సహకారం ఉండబట్టే మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నామని నిత్యం పేదలకు అనురాధ కార్యక్రమాలు కానీ ఇతర రక్తదాన కార్యక్రమాలు ఇంకా ఇతర కార్యక్రమాలు చేస్తున్నామంటే నా ఒక్కరి తోనే కాదని మా ఛారిటబుల్ ట్రస్ట్ టీం ద్వారా వారి యొక్క సేవ సహకారాలు ఉండబట్టే ఈ యొక్క సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సేవా కార్యక్రమంలో నాతో సహకరిస్తున్న మాఛారిటబుల్ ట్రస్టు టీం సభ్యులకు అలానే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాని అలానే రాబోవు రోజుల్లో కూడా మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా త్రేత ఫౌండేషన్ వారు నిత్యం మేము చేస్తున్న కార్యక్రమాలను వారు చూస్తూ మమ్మల్ని సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకి నడిపించడానికి ఆసక్తిగా ఇంకా పనిచేయడానికి మమ్మల్ని గుర్తిస్తూ మా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవార్డ్ లు ప్రధానం చేయడం చాలా సంతోషకరం గా ఉందని డా. స్వర్ణ నాగరాజు తెలిపారు.




## ఆర్వో కొనసాగింపు వెనుక ఆంతర్యం ఏమిటి

**– డిప్యుటేషన్ పూర్తయినా కొనసాగింపు**

**తెనాలి, మేజర్ న్యూస్ :**

మున్సిపల్ అధికారులు కొందరూ ఉద్యోగుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. డెప్యుటేషన్ కాలపరిమితి పూర్తయినప్పటికీ రిలీవ్ చేయకుండా కొనసాగిస్తుండటం ఇందుకు నిదర్శనం! ప్రభుత్వ నిబంధనలకు ఇది వ్యతిరేకమైనప్పటికి అధికారులు వ్యవహరించే తీరు ఇలాగే ఉండటం గమనించాల్సిన అంశం. తెనాలి పురపాలక సంఘ కార్యాలయంలో రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎన్‌వీ రాంప్రసాద్ ఏడాది కాలపరిమితితో కూడిన డెప్యుటేషన్‌పై గొల్లప్రోలు నగర పంచాయతీ నుంచి ఏడాది క్రితం వచ్చారు. సెప్టెంబర్ నెల 20వ తేదీతో కాల పరిమితి పూర్తయింది. అదే నెల 21న రిలీవ్ చేయాల్సి ఉంది. అయినాసరే మున్సిపల్ అధికారులు కొనసాగిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా ఆర్‌ఓను కొనసాగించడంపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై కమిషనర్ అప్పలనాయుడును వివరణ కోరగా తాను శుక్రవారం బాధ్యతలు చేపట్టానని దీనిపై అవగాహన లేదన్నారు. డెప్యుటేషన్ పొడగింపు కోసం వినతి పెట్టుకున్నది లేనిది పరిశీలించాల్సి ఉందన్నారు. పరిశీలన జరిపిన అనంతరం చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు.



## రెండు గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు షోకాజ్ నోటీసులు

**గుంటూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయి, గుర్తింపు లేని రెండు రాజకీయ పార్టీలకు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి షోకాజ్ నోటీసులను జారీ చేశారని జిల్లా కలెక్టర్ ,ఎన్నికల అధికారి ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గత 3 ఆర్థిక సంవత్సరాలకు (2021-22, 2022-23, 2023-24) సంబంధించిన వార్షిక ఆడిట్ అకౌంట్లను, ఎన్నికల వ్యయ నివేదికలను సమర్పించని కారణంగా రిజిస్టర్ అయి, గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు షోకాజ్ నోటీసులను ఎన్నికల సంఘం జారీ చేసిందన్నారు.




**వివరాలు ఈ విధంగా ఉన్నాయి :**

1. అధ్యక్షులు/జనరల్ కార్యదర్శి, ఆల్ పీపుల్స్ పార్టీ, డోరు నెంబరు 7-11-14, గంగానమ్మ పేట , గోపాల రెడ్డి స్ట్రీట్,తెనాలి టౌన్ , గుంటూరు జిల్లా.
2. అధ్యక్షులు/ జనరల్ కార్యదర్శి, నవోదయం పార్టీ డోరు నెంబరు 4-96/2, రామ మందిరం దగ్గర, నల్లక వారి స్ట్రీట్, ఏటుకూరు గ్రామం, గుంటూరు రూరల్ మండలం,

షోకాజ్ నోటీసులను జారీ అయిన ఆయా రాజకీయ పార్టీల అధ్యక్షులు గాని, కార్యదర్శి గాని ఈ నెల 7వ తేదీలోగా చీఫ్ ఎలక్టోరల్ అధికారికి అన్ని రకాల ఆధార పత్రాలతో వ్రాత పూర్వకంగా ఒక వివరణ లేఖ అందజేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెల అక్టోబరు 14వ తేదీన వ్యక్తిగతంగా గుంటూరు జిల్లా వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని 5వ బ్లాకులో చీఫ్ ఎలక్టోరల్ అధికారి వద్ద హాజరుకావాలని నోటీసులో ఆదేశించడం జరిగిందన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307